క్లుప్తంగా

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం

భానుపురి : కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామసభలు నిర్వహిస్తోందని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను మొక్కుబడిగా కొందరికి మాత్రమే మంజూరు చేసి పత్రాలు ఇస్తోందని పేర్కొన్నారు.

నూతనకల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తుల విజయ్‌కుమార్, వీరు యాదవ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఆగిపోయిన వంద పడకల ఆస్పత్రి పనుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఆ నిధులతో పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నరేష్, జనార్దన్, శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నాగారం : సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభలలో పార్టీ నిర్మాణం, కర్తవ్యాలు, నూతన కమిటీల ఎన్నిక జరుగుతుందన్నారు. ఆయనతోపాటు సీపీఎం నాయకులు గూడపుడి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, పాముకుంట్ల రాములు, మొల్కపురి మహేందర్, ఎల్లాగౌడ్ ఉన్నారు.

గురుకుల సిబ్బందిపై చర్య తీసుకోవాలి

భానుపురి : జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థిని వల్లపు హర్షిత ఆత్మహత్యాయత్నానికి బాధ్యులైన గురుకుల పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్నా గురుకుల పాఠశాలల పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని హర్షితను పరామర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, నవీన్, మధు, రాకేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మద్దిరాల : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బుల్లెద్దు యాకమ్మకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.60వేల చెక్కు మంజూరు కాగా మంగళవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, కసనబోయిన లింగయ్య, కాశయ్య, సత్తయ్య, శేఖర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన మేడబోయిన తిరుపతమ్మ అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చులకోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో గ్రామానికి చెందిన రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, మాజీ సర్పంచ్ మద్దీ పద్మలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 60వేలు మంజూరు చేయించి చెక్కును మంగళవారం తిరుపతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెల్లి ఉప్పలయ్య, మద్దీ రాజశేఖర్, పెసర మహేష్, ఎస్‌కే. లతీఫ్, బోళ్ల వెంకన్న, బోళ్ల శ్రీను, పొన్నెబోయిన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : చెక్కు అందజేస్తున్న రేఖ

సంక్షేమ పథకాలపై గ్రామసభలు

- వలు గ్రామాల్లో సభలు ప్రారంభం
- జాబితాలో పేర్లు లేకపోవడంతో కొన్నిచోట్ల ప్రజల ఆందోళన
- అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారుల సూచన



మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



ఆత్మకూర్(ఎస్) : కోటినాయక్‌తండా గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాంబాబు



తిరుమలగిరి : తొండ గ్రామ సభలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు

సూర్యాపేట : ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం వార్డు సభలు నిర్వహించారు. 1వ వార్డు నుంచి 12వ వార్డు వరకు వార్డు సభలు నిర్వహించారు. ఈ సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు తదితర పథకాలకు సంబంధించిన అర్హుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయా వార్డుల అధికారులు ప్రజలకు తెలియజేశారు. కుడకుడలో జరిగిన గ్రామసభలో జాబితాలో తమ పేరు లేని వారు ఆందోళన చేశారు. గ్రామ సభలలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మద్దిరాల : ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం రెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 నుంచి నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలుచేయనున్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లు రాని వారు అధైర్యపడొద్దని, మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ అనిషారూహి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పచ్చిపాల వెంకన్న, బొబ్బిలి వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, మాజీ సర్పంచ్ బర్పటి ఉపేందర్, ఎల్లు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, వల్లపు రమేష్, కూజ ఎల్లేష్, రేట్నేని జన్నయ్య, సోమేశ్వర్‌రావు, స్వరూప్, తీగల వెంకన్న, ప్రసాద్‌రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మంగళవారం పెద నెమిలలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల అమలును అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. గ్రామసభల్లో పేరు రాని వారు అధైర్య పడకూడదని, పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం టీక్యాతండాలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అదే విధంగా మండలంలోని చిల్పకుంట్ల, మాచనపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, ఏఓ మురళీబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వం చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలపై మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. కోటి నాయక్ తండాలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు హాజరయ్యారు. కోటి నాయక్ తండా, ఏనుబాముల, దాచారం, నెమ్మికల్లు, గట్టికల్లు, పీపా నాయక్ తండా, తుమ్మల పెన్‌పహాడ్, బోర్యతండా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. అర్హులకు ఇళ్ల జాబితాలో పేర్లు లేవని, అనర్హులు ఉన్నారంటూ కొందరు లబ్ధిదారులు అధికారులకు తెలిపారు. అడిగారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీఓ హసీం, వ్యవసాయ అధికారిని దివ్య, సూపరింటెండెంట్ వెంకటాచారి, ఎంపీఓ రాజేష్, ఆర్‌ఐలు ప్రదీప్‌రెడ్డి, స్వప్న, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సంక్షేమ పథకాలపై మంగళవారం తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో జరిగిన గ్రామ సభలు రసాభాసగా మారాయి. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నా తమ పేర్లు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసాలో రాకపోవడంతో కొంతమంది లబ్ధిదారులు అధికారులతో ఘర్షణ పడ్డారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే తమ పేర్లు లేవని ఆరోపించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, మరలా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటమణికరణ్, ఎంపీడీఓ లాజరస్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి భీమ్‌సింగ్, ఏపీఓ లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం, రావులపల్లి ఎక్స్‌రోడ్డుతండా, సింగారంతండాలలో మంగళవారం అధికారులు గ్రామసభలను నిర్వహించారు. కొత్తగూడెంలో అధికారులు అర్హుల జాబితాను చదివారు. రేషన్‌కార్డుల జాబితాను చదువుతున్న క్రమంలో కొందరు గ్రామస్తులు కొత్త రేషన్‌కార్డులపై అధికారులను నిలదీశారు. రావుపల్లి ఎక్స్‌రోడ్డుతండా, సింగారంతండాలలో నిర్వహించిన గ్రామసభలు సజావుగా జరిగాయి. కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, ఇన్‌చార్జ్ ఏడీ బాలక్రిష్ణ, ఎంఈఓ బోయిని లింగయ్య, ఎంపీఓ సందీప్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్లు కర్ణాకర్, ఏఈఓ సాయిసృజన, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ శ్రీధర్‌రెడ్డి కోరారు. మంగళవారం అడివెంల, కుంచమర్తి, ఉయ్యాలవాడ, కోమటిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు 4 పథకాల లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ గోపి, ఎంఈఓ బాలునాయక్, ఎస్ఐ బాలకృష్ణ, ఏపీఓ ఉపేందర్, గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, ఎంపీఎస్ఓ సైదిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలేందర్‌రావు, ఈసీ నగేష్, కార్యదర్శులు లింగయ్య, మహాలక్ష్మి, జ్యోతి, నవీన్‌రెడ్డి, రమేష్, మౌలాన, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. పేర్లు రాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్టయ్య, పీఆర్ డీఈ ఆర్.గోపి, ఎంపీఓ దయాకర్, సీడీపీఓ శ్రీవాణి, ఏపీఓ నాగయ్య, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు జరిగాయి. కుక్కడంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, కుంటపల్లిలో తహసీల్దార్ అమీన్‌సింగ్, రెడ్డిగూడెంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, రామచంద్రపురంలో ఎంపీడీఓ, మామిండ్ల మడవలో ఎంపీఓ ఇబ్రహీం ఖలీల్ గ్రామసభలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఓ గుండు వెంకన్న, ఏపీఎం మైసయ్య, ఏఈఓ అనుష, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, మద్దెల భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు మద్దెల రాములు, నక్క రాములు, ముక్కాల వీరస్వామి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నాగారం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని డీఈఓ, మండల ప్రత్యేక అధికారి కె.అశోక్ అన్నారు. మంగళవారం పేరబోయినగూడెం, నర్సింహులగూడెం, శాంతినగర్, మామిడిపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు వస్తాయని, గ్రామసభలో ప్రకటించిన జాబితాలో పేరు లేనివారు ఆందోళన చెందవద్దని, వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, ఎస్ఐ ఎం.ఐలయ్య, ఏఓ కృష్ణకాంత్, డీటీ షాహిన్‌బేగం, ఎంపీఎస్ఓ చింతమల్ల రమేష్, ఏపీఓ రవి, ఏపీఎం శోభారాణి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం రంగయ్యగూడెం, చిన సీతారాంతండా, దుబ్బతండా, జల్మాలకుంట, నాగులపహాడ్, చెట్లముకుందాపురం, నారాయణగూడెం, న్యూ బంజారాహిల్స్ తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏఓ అనిల్‌కుమార్, ఎంపీఓ సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : పెద నెమిలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి : కొత్తగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు



అర్వపల్లి : కుంచమర్తిలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న డీపీఓ శ్రీధర్‌రెడ్డి



చివ్వెంల : గ్రామసభలో పాల్గొన్న అధికారులు



మద్దిరాల : కుక్కడం గ్రామ సభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు



నాగారం : పేరబోయినగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న డీఈఓ, ప్రత్యేక అధికారి అశోక్



పెన్‌పహాడ్ : రంగయ్యగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ప్రసాద్



తిరుమలగిరి : 4వ వార్డులో అధికారులతో వాగ్వాదం చేస్తున్న వార్డు సభ్యులు

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

అర్వపల్లి : క్షయవ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ కోరారు. మంగళవారం లోయపల్లి గ్రామంలో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 10 మందికి పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. క్షయ లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో సంప్రదించి తగు వైద్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, ఆశా కార్యకర్తలు మనీల, కర్మిల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

అర్వపల్లి : విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బాలు నాయక్, తొలిమెట్టు కార్యక్రమ మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో చదివించి, రాయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆచారి, ఉపాధ్యాయులు ధనమూర్తి, కోదండరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన వారికి గుర్తింపు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దామోదర్‌రెడ్డి

భానుపురి : యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైట్ హౌస్‌లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్–5 పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జావేద్ బేగ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు, పందిరి మల్లేష్, జమండ్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వినియోగదారుల ఫోరం నాయకుడు కిష్టయ్య మృతి



కిష్టయ్య (ఫైల్)

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన వినియోగదారుల ఫోరం రాష్ట్ర నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు, లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక సభ్యుడు సుతారపు కిష్టయ్య (81) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కిష్టయ్యకు ఎమ్మెల్యే మందుల సామేల్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నాయకుల నివాళులు

సుతారపు కిష్టయ్య మృతి చెందడంతో మంగళవారం మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్‌యాదవ్, మాజీ సర్పంచ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుడిపల్లి సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, ఎల్లెంల కొమిరెల్లి, బింగి కృష్ణమూర్తి, చింత నర్సింహ, రెంటాల కరుణకుమార్, దడిపల్లి వెంకట్, శిగ శ్రీను, మాదగాని శ్రీను తదితరులు ఉన్నారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



తుంగతుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న మల్లు లక్ష్మి

తుంగతుర్తి : ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, ప్రజా పోరాటాలతోనే వాటిని అరికట్టవచ్చని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటా సీపీఎం ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, గడ్డం ఎల్లయ్య, దేవరాజు, ముత్తయ్య, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టు చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) ఆలయ చైర్మన్, సీనియర్ న్యాయవాది పోలెబోయిన నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్ పోలెబోయిన నరేష్ పిళ్లై యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, న్యాయవాదులు వీవీరావు, నాయిని రామ్మోహన్‌రావు, సుంకరబోయిన రాజు, వసంత సత్యనారాయణ పిళ్లై, సీనపల్లి సోమేశ్వర్, జి.రమాదవి, మారపాక వెంకన్న, నర్సింగరావు, కోణం రఘురామయ్య, పత్తిపాక రాధాక్రిష్ణ, ఏడిండ్ల అశోక్, నర్సింగరావు, దండ వెంకట్ రెడ్డి, కట్ట సుధాకర్, దావుల వీరప్రసాద్, మంగులాల్, శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్, బచ్చలకూరి గోపి, జిలకర చంద్రమౌళి, శశిరేఖ, సుజాత పాల్గొన్నారు.

ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలి

- ప్రొఫెసర్ వెంకట రాజయ్య

సూర్యాపేట : ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ వెంకట రాజయ్య తెలిపారు. మంగళవారం సూర్యాపేట బాల భవన్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఒలింపియాడ్ ఉపన్యాస పోటీల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆంగ్లంలో పట్టు సాధించేలా ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. ఒలింపియాడ్ ఉపన్యాస పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 109 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. వారికి ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య, మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామ్ సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పబ్బతి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామ్మూర్తి, కాసిం ఖాన్, బెజ్జంకి శ్రీనివాస్ చారి, మండవ సైదులు, ప్రవీణ్ కుమార్, సైనాజ్ బేగం, దేగల కృష్ణ, నస్రీన్, పద్మశ్రీ, అరుంధతి జిలాని, ఏనుగుతల రమేష్, చెవుగోని వెంకయ్య, శైలజ, వీరస్వామి పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు

రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ టెస్టుకు ఎంపిక

నూతనకల్ : పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గడ్డమీది జాహ్నవి రాష్ట్రస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. శివయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో మంగళవారం నిర్వహించిన ఇంగ్లిష్ ఒలింపియాడ్ టెస్టులో జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థికి జిల్లా ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు చవగాని వెంకయ్యగౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉమారాణి, ప్రశాంతి, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవకారుడు లెనిన్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

భానుపురి : సోషలిస్ట్ సిద్ధాంతం ఆచరించిన విప్లవకారుడు లెనిన్ అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో లెనిన్ వర్ధంతిని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, సీపీఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, ఎండీ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, నాయకులు రెడీమల శ్రీనివాస్, దేశగాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

భానుపురి : ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు లెనిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లెనిన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లాపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకనపోయిన శేఖర్, వీరబోయిన రవి, నాయకులు అవిర అప్పయ్య, వెలుగు మధు చేగువేరా, కంచుగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అర్వపల్లి నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు బస్సును ప్రారంభిస్తున్న డీఎం, అసిస్టెంట్ మేనేజర్

అర్వపల్లి : అర్వపల్లి నుంచి హైదరాబాద్, హన్మకొండలకు కొత్తగా ప్రారంభిస్తున్న బస్సు సర్వీస్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డి. సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ బి. సైదులు కోరారు. మంగళవారం అర్వపల్లి నుంచి జాజిరెడ్డిగూడెం, నకిరేకల్ మీదుగా దిల్‌సుఖ్‌నగర్‌కు, అర్వపల్లి నుంచి తుంగతుర్తి, గొట్టిపర్తి మీదుగా హన్మకొండకు వెళ్లే బస్ సర్వీసులను ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి నుంచి ప్రతిరోజు ఉదయం 9గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరి అర్వపల్లికి 9.20కి చేరుకుంటుందని అక్కడి నుంచి జాజిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి నకిరేకల్ మీదుగా దిల్‌సుఖ్‌నగర్‌కు మధ్యాహ్నం 12.30 గంటలకు వెళ్లి తిరిగి అక్కడి నుంచి మధ్యాహ్నం 1గంటకు బయలుదేరి సాయంత్రం 4గంటలకు అదే రూట్లలో అర్వపల్లికి చేరుతుందని చెప్పారు. అర్వపల్లి నుంచి హన్మకొండ బస్సు ఉదయం 9.45కు బయలుదేరి తుంగతుర్తి మీదుగా గొట్టిపర్తి నుంచి హన్మకొండకు మధ్యాహ్నం 1గంటకు చేరుకుంటుందని, తిరిగి 2గంటలకు అక్కడ ప్రారంభమై సాయంత్రం అర్వపల్లికి చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈదుల వీరపాపయ్య, బైరబోయిన సైదులు, దావుల లింగయ్య, వనం రమేష్, ఇమ్మడి సోమయ్య, గుగ్గిళ్ల వేణు, మర్రిపల్లి సురేష్, లింగంపల్లి సీతారాములు, యాకూబ్, కుంభం సత్తయ్య, రమావత్ లాలు, లింగంపల్లి సైదులు, రాజు, లక్ష్మీనారాయణ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

చివ్వెంల : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని నల్లగొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు వీరయ్య అన్నారు. మంగళవారం దురాజ్‌పల్లి గ్రామ శివారులోని శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ పాఠశాలలో నిర్వహిస్తున్న 2024–25 విద్యా సంవత్సర ఒలింపిక్స్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడల్లో సూర్యాపేట పరిసర ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ గడ్డం వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్. శ్రీనివాస్, డైరెక్టర్ హర్దిక్ తదితరులు పాల్గొన్నారు.

నూర్జహాన్‌పేట వాసికి ఐకార్‌లో పీహెచ్‌డీ సీటు



నాగేంద్రచారి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామానికి చెందిన కైరోజు నాగేంద్రచారి ఐకార్ (జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం) ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం నాదియా జిల్లాలోని బీదన్‌చంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆగ్రోనమీ విభాగంలో పీహెచ్‌డీ సీటు సాధించినట్లు తెలిపారు. సీటు సాధించడం పట్ల నాగేంద్రచారిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. అతడు హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాడు.